KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 106 | శుక్రవారం 03 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## నేటి మాట

సమాన భావం ఉన్న స్నేహమే
కలకాలం నిలబడుతుంది



-స్వామి వివేకానంద

## ఇరాన్ యుద్ధంపై ట్రంప్ స్టేట్‌మెంట్

### 4 శాతం పెరిగిన బ్రెంట్ క్రూడ్ ధర

- డబ్ల్యూటీఐ ధరలు కూడా పెరుగుదల
- హోర్ముజ్ జలసంధి భయం
- సరఫరా అంతరాయం ఆందోళన
- మార్చిలోనే 54% పెరుగుదల
- 150 డాలర్లకు చేరే అవకాశం




## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు..

### రెండో దశ నోటిఫికేషన్ విడుదల

- ఏప్రిల్ 9 వరకు నామినేషన్లు
- ఏప్రిల్ 29న పోలింగ్
- మే 4న ఓట్ల లెక్కింపు
- రెండు దశల్లోనే ఎన్నికలు
- 142 స్థానాలకు రెండో దశ పోలింగ్





## ఏపీలో ముగిసిన సర్పంచుల పాలన..

- ప్రత్యేకాధికారుల నియామకం
- అధికారుల చేతుల్లో పంచాయతీలు
- తహశీల్దార్లు, ఎంపీడీఓలకు బాధ్యతలు
- కీలక సేవల పర్యవేక్షణ
- ఎన్నికలపై ఆసక్తి పెరుగుతోంది
- రికార్డులు అప్పగించాలని ఆదేశాలు




## ఇండోనేషియాను వణికించిన భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 6.8 తీవ్రత
- సునామీ హెచ్చరికల జారీ
- తీర ప్రాంతాల ఖాళీ
- పొరుగు దేశాలకు అలర్ట్
- భవనాలకు భారీ నష్టం
- 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి




# కేరళంలో యూడీఎఫ్ మేనిఫెస్టో రిలీజ్

## కేరళం సీఎంకు రేవంత్ రెడ్డి చాలెంజ్




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** తెలంగాణలో కేసీఆర్ ఫ్యామిలీకి, కేరళలో విజయన్‌కు పెద్ద తేడా లేదని, పదేళ్లలో అటు తెలంగాణను కేసీఆర్, ఇటు కేరళను విజయన్ భ్రష్టు పట్టించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 2023 డిసెంబర్ లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించామని, ఈ నెలలో కేరళలో కూడా పదేళ్ల పాటు ఉండేలా యూడీఎఫ్ ప్రభుత్వం రాబోతోందని జోస్యం చెప్పారు. కేరళం పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి అక్కడ తన రెండోరోజు పర్యటనలో భాగంగా గురువారం కొచ్చిన్‌లో యూడీఎఫ్ కూటమి మేనిఫెస్టోను స్థానిక నేతలతో కలిసి విడుదల చేశారు. మొత్తం ఐదు గ్యారెంటీలతో ఈ మేనిఫెస్టోను రూపొందిచారు. ఈ సందర్భంగా కేరళం సీఎంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు.

**విజయన్‌కు సవాల్:**

ఈ సందర్భంగా కేరళం సీఎం పినరయి విజయన్?కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజాపాలన నడుస్తోంది మా రాష్ట్రానిక వచ్చి ఆరు గ్యారెంటీలు ఎలా అమలవుతున్నాయో వచ్చి చూడాలని చాలెంజ్ చేశారు. తెలంగాణలో మేము పాలకులుగా కాకుండా సేవకులంగా పని చేస్తున్నామని ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మాకు మద్దతు తెలిపారన్నారు. తెలంగాణలో 67,173 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రైతుల రుణాల మాఫీ చేశామన్నారు.రైతు భరోసాకు రూ. 18 కోట్లు ఇచ్చినట్లు వెల్లడించారు. నాకు మంత్రిగా అనుభవం లేకపోయినా ప్రజల జీవితాలను చూసిన అనుభవం ఉందన్నారు. కేళం మరో తెలంగాణ కాబోతోందన్నారు.

## తెలంగాణ ఎక్సైజ్‌కు రికార్డు ఆదాయం

### హిస్టరీలో ఫస్ట్ టైమ్ రూ.40,209 కోట్లకు చేరిక




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఖజానాకు మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రతి సంవత్సరం భారీగా పెరుగుతూ వస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ ఏకంగా రూ. 40,209 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

## ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ కీలక పరిణామం

### ఐప్యాక్ సంస్థల్లో ఈడీ సోదాలు




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** ప్రముఖ రాజకీయ వ్యూహకర్త సంస్థ ఐప్యాక్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు గురువారం ఉదయం నుంచే సోదాలు నిర్వహిస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ఎన్ జిటీ లో భారీ ఊరట

# మూసీ సుందరీకరణకు లైన్ క్లియర్




న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఈ ప్రాజెక్టును సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (ఎన్ జిటీ) డిస్మిస్ చేసింది. దీంతో మూసీ ప్రక్షాళన పనులకు ఉన్న ప్రధాన న్యాయపరమైన అడ్డంకి తొలగిపోయినట్లయింది. అయితే, మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని కార్తిక్ రెడ్డి ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యూనల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటి సరైన సాంకేతిక లేదా శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని ఎన్జీటీ పేర్కొంది. కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేమని, పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్ విఫలమయ్యారని ట్రిబ్యూనల్ అభిప్రాపడుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

కాగా, హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మూసీ నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో సుందరీకరించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సుమారు రూ.50 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది.

# రేవంత్ సర్కార్ లెక్క తప్పింది

## నిధుల మళ్లింపుపై కాగ్ అభ్యంతరాలు

- రూ. 9,420 కోట్ల భారీ లోటు
- రెవెన్యూ మిగులు ఆశలు చెదిరాయి
- జీతాల వ్యయం పెరుగుదల ప్రభావం
- ఉచిత విద్యుత్ భారం పెరుగుదల
- ఖర్చుల వర్గీకరణలో పొరపాట్లు
- రూ. 1,865 కోట్ల లెక్కల తేడా
- వడ్డీ లెక్కల్లో గందరగోళం
- గత ఏడాదితో పోలిస్తే మార్పు




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన తాజా రిపోర్టు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కాగ్ నివేదికలోని లెక్కల ప్రకారం.. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 297 కోట్ల రెవెన్యూ మిగులు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసినా.. అది భారీ లోటుకు దారి తీసింది. అనుకున్నదొక్కటి అయిందొక్కటి అన్నట్లు రెవెన్యూ మిగులు ఉంటుందని ఆశించినా.. వాస్తవంలో మాత్రం రూ. 9,420 కోట్ల భారీ రెవెన్యూ లోటు ఏర్పడటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో రూ.1,865.90 కోట్ల వ్యయాన్ని రెవెన్యూ విభాగంలో చూపాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం తప్పుగా మూలధన విభాగంలో బడ్జెట్ చేసి ఖర్చు చేసినట్లు కాగ్ గుర్తించింది. 2024-2025 లెక్కల ప్రకారం.. రాష్ట్ర రెవెన్యూ వ్యయం రూ. 1,77,224 కోట్లు కాగా.. రెవెన్యూ ఆదాయం రూ. 1,67,804 కోట్లుగా నమోదైంది. వ్యయం పెరగడంతో తెలంగాణ రూ. 9,420 కోట్ల రెవెన్యూ లోటును చవిచూసింది. అయితే అంతకుముందు ఆర్థిక ఏడాది అంటే 2023-2024లో తెలంగాణ రూ. 779 కోట్ల రెవెన్యూ మిగులును నమోదు చేయడం గమనార్హం. అయితే ఈ రెవెన్యూ లోటుకు ప్రధాన కారణం జీతాల వ్యయం అని తెలుస్తోంది. అంతకుముందు ఏడాది జీతాలు రూ. 27,883 కోట్లు ఉండగా.. ఈ ఏడాది రూ. 30,189 కోట్లకు పెరిగినట్లు గుర్తించారు.

అదే సమయంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు వల్ల ప్రభుత్వ ఖజానాపై సబ్సిడీల భారం పెరగడం.. సాధారణ సేవలు, వడ్డీ చెల్లింపులపై ఖర్చులు అధికం కావడం కూడా రెవెన్యూ లోటుకు దారితీశాయని కాగ్ అంచనా వేసింది. అయితే సామాజిక, ఆర్థిక సేవలపై చేసే వ్యయం తగ్గినట్లు గుర్తించింది. ఈ నేపథ్యంలోనే 2024-25 ఆర్థిక ఏడాదిలో అకౌంటింగ్ వర్గీకరణలో జరిగిన పొరపాట్లను కూడా కాగ్ గుర్తించింది. గ్రాంట్లు, చిన్న పనులు, వాహనాల నిర్వహణ, ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్, కృష్ణా-గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు ఇచ్చే నిధులు వంటి రూ. 1,865.90 కోట్లను రెవెన్యూ విభాగంలో చూపాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం మూలధన విభాగంలో చూపించింది. అదే సమయంలో వాహనాలు, మెషీన్ల కొనుగోలుకు సంబంధించిన రూ. 109.88 కోట్లను మూలధన విభాగంలో చూపాల్సి ఉండగా.. వాటిని రెవెన్యూ విభాగంలో నమోదు చేశారు. ఈ తప్పుల కారణంగా కూడా లెక్కలు తారుమారైనట్లు పేర్కొంది.

మిగతాది 2 లో

## చంద్రుని మీదకి దూసుకెళ్లిన ఆర్టెమిస్ -2




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అర్టెమిస్-2' మిషన్ ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. 1972లో జరిగిన అపోలో-17 మిషన్ తర్వాత, అంటే సుమారు 54 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం, మళ్ళీ మానవులను చంద్రుడి దరిచేర్చే మొదటి 'క్రూడ్ మిషన్' ఇదే కావడం విశేషం

## ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి యూపీఐ లావాదేవీలు




**న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** దేశంలో డిజిటల్ చెల్లింపులు కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపులు ఏకంగా 10 శాతం పెరిగాయిఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ) బుధవారం గణాంకాలను వెల్లడించింది.

# ఏపీలో ముగిసిన సర్పంచుల పాలన..

## నేటి నుంచి 'ప్రత్యేకాధికారుల' చేతుల్లోకి పంచాయతీలు!

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల ఐదేళ్ల పాలనా కాలం గురువారం అధికారికంగా ముగిసింది. 2021లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2 అర్ధరాత్రితో పూర్తి కావడంతో, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిర్వహణ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఎన్నికలు జరిగి, పాలకవర్గాలు కొలువుదీరే వరకు గ్రామాల్లో పాలన కుంటుపడకుండా 'ప్రత్యేకాధికారుల' నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచి గ్రామ పంచాయతీల బాధ్యతలను ప్రత్యేకాధికారులు స్వీకరించారు.

ఆయా మండలాల్లోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓ, ఇతర గెజిటెడ్ స్థాయి అధికారులకు గ్రామ పంచాయతీల అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలను అప్పగించారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని గ్రామాలకు అధికారులను కేటాయిస్తూ ఇప్పటికే నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నిధుల విత్‌డ్రా, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అత్యవసర విధులను వీరే పర్యవేక్షిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అంతవరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు మరియు పరిపాలన అంతా ఈ ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలోనే సాగనుంది. సర్పంచులు తమ రికార్డులను, చెక్ పవర్ బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

# ఇండోనేషియాను వణికించిన భారీ భూకంపం

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఇండోనేషియాలో బుధవారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. అనంతరం వెలువడిన సునామీ హెచ్చరికలు ఆగ్నేయాసియా ప్రాంతాన్ని మరోసారి వణికించాయి. రిక్టర్ స్కేలుపై 6.1 నుండి 6.8 మధ్య తీవ్రతతో నమోదైన ఈ భూకంపం, ఇండోనేషియా తూర్పు భాగంలోని తెర్నేట్ సమీపంలో సముద్ర గర్భంలో కేంద్రీకృతమైంది. ఈ భూకంపం సముద్ర మట్టానికి చాలా తక్కువ లోతులో సంభవించడం వల్ల సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగిసిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ఇండోనేషియా వాతావరణ మరియు భూభౌతిక సంస్థ, తక్షణమే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో మలేషియా, ఫిలిప్పీన్స్ వంటి పొరుగు దేశాలతోపాటు ఇండోనేషియాలోని సుమత్రా ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల అనేక భవనాలు దెబ్బతిన్నాయని సమాచారం. ప్రాణనష్టానికి సంబంధించిన అధికారిక వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రజలు మరో 24 గంటల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది.

# భారత ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ఆ రసాయనాలపై దిగుమతి సుంకం రద్దు

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): దేశీయ పరిశ్రమలకు ఊరటనిస్తూ సప్లయ్ లింక్‌ను మరింత బలోపేతం చేసేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు కొన్ని ముఖ్యమైన రసాయనాలపై దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లుగా ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ మినహాయింపులు నేటి నుంచి జూన్ 30, 2026 వరకు 3 నెలల పాటు అమలులో ఉండనున్నాయి. దిగుమతి సుంకం రద్దు మినహాయింపు పొందిన కెమికల్స్‌లో అమ్మోనియం నైట్రేట్, మెథనాల్, స్టైరీన్, ఎసిటిక్ యాసిడ్, పాలీవినైల్ క్లోరైడ్ ఉన్నాయి. అదేవిధంగా రసాయనాలతో పాటు, అమ్మోనియం నైట్రేట్‌పై విధించే అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్ నుంచి కూడా ప్రభుత్వం మినహాయింపునిచ్చారు.

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వ్యవసాయం, నిర్మాణం, తయారీ రంగాలకు అవసరమైన ముడి సరుకుల ధరలు తగ్గే అవకాశం ఉంది. దీంతో పారిశ్రామిక ఉత్పాదకత పెరగడమే కాకుండా, వినియోగదారులపై ధరల భారం తగ్గే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. గుజరాత్‌లోని భరూచ్ వంటి కెమికల్ హబ్‌లలో ఉన్న పరిశ్రమలకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# 22 నిమిషాల్లోనే కాళ్ల బేరానికి పాకిస్తాన్,

## మళ్లీ కుట్రలకు ప్రయత్నిస్తే..

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఇరాన్ యుద్ధం నీడలో ఎలాంటి "దుస్సాహసానికి" పాల్పడొద్దని పాకిస్తాన్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ఏడాది పూర్తవుతున్న కొద్ది రోజుల ముందు ఆయన నుంచి ఈ వార్నింగ్ వచ్చింది. కేరళలో జరుగుతున్న సైనిక్ సమ్మాన్ సమ్మేళనంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలోని అశాంతిని అవకాశంగా తీసుకుని పాకిస్థాన్ అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తే, భారతదేశం యొక్క ప్రతిస్పందన "నిర్ణయాత్మకంగా" ఉంటుందని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే, మన పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడొచ్చుని, అలా జరిగితే భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కేవలం 22 నిమిషాల్లోనే పాకిస్తాన్ కాళ్ల బేరానికి వచ్చిందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఏప్రిల్ 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 25 మంది పర్యాటకులు హత్య చేయబడిన తర్వాత, భారత్ పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది.

ఉరి దాడి తర్వాత సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాన్ని గట్టి దెబ్బ కొట్టామని రాజ్‌నాథ్ సింగ్ అననారు. ఢిల్లీలో ఇటీవల పాకిస్తానీ పౌరులు పట్టుబడిన తర్వాత, పాకిస్తాన్ మీడియా తమ దేశంపై భారత్ ఒక ఆపరేషన్‌కు సిద్ధమవుతుందని ఆరోపించిన తర్వాత రాజ్‌నాథ్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. అమెరికా ఇరాన్ యుద్ధంలో పాకిస్తాన్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఇలాంటి ఆపరేషన్ చేయడానికి భారత్ ప్లాన్ చేస్తుందని పాకిస్తానీ దినపత్రిక ది డాన్ నివేదించింది.

# ప్రొఫెసర్‌తో అక్రమ సంబంధం అంటూ పుకార్లు



## మెడికల్ స్టూడెంట్ ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రొఫెసర్‌తో అక్రమ సంబంధం ఉందని తోటి విద్యార్థులు పుకార్లు వ్యాప్తి చేయడంతో మానసికంగా కృంగిపోయిన ఓ వైద్య విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. కర్ణాటకలోని మల్లాడిహళ్లిలో ఉన్న రాఘవేంద్ర ఆయుర్వేద కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ చివరి సంవత్సరం చదువుతున్న నిఖిత (22) తన ఇంట్లో సూసైడ్ చేసుకుంది. విద్యార్థిని తండ్రి, కాలేజీ ప్రిన్సిపాల్ ఉమాశంకర్ జీఎన్ దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. నిఖిత తన కళాశాలలోని డాక్టర్ రాజు అనే లెక్చరర్‌తో తన చదువు విషయంలో ఆయనతో చొరవగా మాట్లాడేది. అయితే నిఖిత క్లాస్ మేట్స్ కొందరు నిఖితకు, సదరు లెక్చరర్?కు మధ్య ఎఫైర్ ఉందని పుకార్లు పుట్టించి వాటిని వ్యాప్తి చేశారు.

తప్పుడు ప్రచారం చేయడంతోనే ఆగకుండా పదే పదే తన కూతురని ఆమె క్లాస్‌మేట్స్ అవమానపరిచేలా మాట్లాడారని నిఖిత తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తప్పుడు ప్రచారాలను పట్టించుకోకుండా చదువుపై దృష్టి సారించాలని తాము తమ కూతురుకు ధైర్యం చెప్పామని అయినా తోటి విద్యార్థులు వేధింపులు ఆపకపోవడంతో మనస్థాపం చెంది ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. తన కూతురు గదిలో ఆత్మహత్య లేఖ లభించిందని ఇందులో తన కుమార్తె మరణానికి కారణమని ఆరోపిస్తున్న సహవిద్యార్థుల పేర్లను పేర్కొందని తెలిపరు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ కీలక పరిణామం..

## ఐప్యాక్ సంస్థల్లో ఈడీ సోదాలు

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా ఉన్న ఐప్యాక్ ప్రధాన కార్యాలయాలతో పాటు ఆ సంస్థ వ్యవస్థాపకుల నివాసాల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, ముంబై నగరాల్లోని ఐప్యాక్ కార్యాలయాలపై ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, ఐప్యాక్ ఫౌండర్ల వ్యక్తిగత నివాసాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం.

మనీలాండరింగ్ కోణంలో విచారణ..

బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసులో భాగంగా గత కొంతకాలంగా ఐప్యాక్ ఆర్థిక లావాదేవీలపై నిఘా ఉంచిన ఈడీ అధికారులు, మనీలాండరింగా జరిగినట్లుగా ప్రాథమిక ఆధారాలు సేకరించారు. రాజకీయ వ్యూహాల కోసం వివిధ పార్టీల నుండి అందుకున్న నిధుల మళ్లింపుపై ప్రధానంగా దృష్టి సారించారు. విదేశీ నిధుల సమీకరణలోనూ నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు అనుమానిస్తున్నారు. దేశవ్యాప్తంగా పలు పార్టీలకు ఎన్నికల వ్యూహాలను అందించే ఐప్యాక్ సంస్థపై ఈడీ దాడులు జరగడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. ఈ సోదాల అనంతరం ఈడీ అధికారులు అధికారికంగా ఏవైనా వివరాలు వెల్లడిస్తారేమో వేచి చూడాలి.

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్ జిటీ లో భారీ ఊరట..

## మూసీ సుందరీకరణకు లైన్ క్లియర్

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఈ ప్రాజెక్టును సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (ఎన్ జిటీ) డిస్మిస్ చేసింది. దీంతో మూసీ ప్రక్షాళన పనులకు ఉన్న ప్రధాన న్యాయపరమైన అడ్డంకి తొలగిపోయినట్లయింది. అయితే, మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని కార్తిక్ రెడ్డి ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యూనల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటి సరైన సాంకేతిక లేదా శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని ఎన్జీటీ పేర్కొంది. కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేమని, పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్ విఫలమయ్యారని ట్రిబ్యూనల్ అభిప్రాపడుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. కాగా, హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మూసీ నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో సుందరీకరించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సుమారు రూ.50 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. అయితే, తాజాగా నేషల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం ఉంది. ఇందులో భాగంగా ఇప్పటికే మూసీ నదిలో మురుగునీరు కలవకుండా ఎస్టీపీ ల నిర్మాణం, నది పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు వంటి పనులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# కేరళంలో యూడీఎఫ్ మేనిఫెస్టో రిలీజ్..

## కేరళం సీఎంకు రేవంత్ రెడ్డి చాలెంజ్

మొదటి పేజీ తరువాయి

**ఉచిత బస్సు ప్రయాణం, రూ.3000 పెన్షన్:** 'కేరళ గెలుస్తుంది – యూడీఎఫ్ నడిపిస్తుంది' అనే నినాదంతో 'ఇందిర గ్యారెంటీ' పేరుతో పలు ఆకర్షణీయమైన పథకాలను తమ ఎన్నికల హామీలుగా యూడీఎఫ్ ప్రకటించింది.మహిళా సంక్షేమం కింద కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. కళాశాల విద్యార్థినులకు నెలకు రూ.1,000 ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక పెన్షన్ పథకం కింద సంక్షేమ పెన్షన్లను రూ.3,000 కు పెంపు, మాజీ ముఖ్యమంత్రి ఉమ్మన్ చాందీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా కల్పించనున్నట్లు తెలిపారు. వ్యాపారాలు ప్రారంభించే యువతకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. నిరుద్యోగుల కోసం 'జాబ్ వాచ్ టవర్', యువశ్రీ పథకం అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు బెడ్ పొందడం ప్రాథమిక హక్కుగా (ఎవరూ నేలపై పడుకోవాల్సిన అవసరం ఉండదు) మారుస్తామని ప్రకటించారు.

బీపీఎల్ కుటుంబాలకు ఉచిత డయాలసిస్, మొబైల్ కీమోథెరపీ యూనిట్ల ఏర్పాటు, మహిళలకు ఉచిత మ్యామోగ్రామ్ పరీక్షలు, జిప్మర్ తరహాలో 'నో బిల్' (ఖర్చు లేని) ఆసుపత్రుల స్థాపిస్తామని హామీ ఇచ్చారు. విదేశాల్లో చదువుకునే పేద విద్యార్థుల కోసం 'కె.ఆర్. నారాయణన్ స్కాలర్‌షిప్'. వాయనాడ్‌లో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆశా వర్కర్ల వేతనం రోజుకు 700 కు పెంపు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖ కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మేనిఫెస్టోలోని హామీల అమలును పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక ఎంపవరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు యూడీఎఫ్ ప్రకటించింది. కేరళను ప్రపంచ స్థాయి హెల్త్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ లక్ష్యమని కూటమి వెల్లడించింది.

# ఇరాన్ యుద్ధంపై ట్రంప్ స్టేట్‌మెంట్

## 4 శాతం పెరిగిన బ్రెంట్ క్రూడ్ ధర

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఇరాన్‌తో వార్‌పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా ప్రకటన అంతర్జాతీయ చమురు మార్కెట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది. వైట్‌హౌస్ నుంచి డొనాల్డ్ ట్రంప్ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన కొద్దిసేపటికే ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ ప్రామాణికమైన బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 105 డాలర్ల మార్కును దాటగా, అమెరికన్ చమురు ధర డబ్ల్యూటీఐ బ్యారెల్‌కు 103 డాలర్ల పైకి చేరింది.

మార్కెట్ ఆందోళనకు కారణాలివే..

ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా రవాణా నిలిచిపోతుందనే భయాందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగాయి. ట్రంప్ తన ప్రసంగంలో ఈ జలసంధి గురించి ప్రస్తావించడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఇరాన్ సైనిక సామర్థ్యం దెబ్బతిన్నదని, నాయకత్వం అంతమైందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో పశ్చిమ ఆసియా నుంచి చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేవలం మార్చి నెలలోనే చమురు ధరలు దాదాపు 54 శాతం మేర పెరగడం గమనార్హం. ఇది 1990 తర్వాత నమోదైన అత్యధిక నెలవారీ పెరుగుదలగా రికార్డులకు ఎక్కింది. ఓ వైపు యుద్ధం కొనసాగుతుండగా క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలు తగ్గకపోవడంతో చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ యుద్ధం ముదిరితే బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 150 డాలర్ల వరకు వెళ్లవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది భారత్ వంటి చమురు దిగుమతి చేసుకునే దేశాలపై పెను ఆర్థిక భారాన్ని మోపనుంది.

# ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి యూపీఐ లావాదేవీలు

కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ) బుధవారం గణాంకాలను వెల్లడించింది. దీని ప్రకారం, మార్చి నెలలో మొత్తం యూపీఐ లావాదేవీలు రూ. 29.52 లక్షల కోట్లకు చేరగా, ఇది ఫిబ్రవరిలో జరిగిన రూ. 26.84 లక్షల కోట్ల కంటే 10 శాతం ఎక్కువ. ముఖ్యంగా డిమాండ్ పెరుగుదలతో పాటు అంతకుముందు ఫిబ్రవరిలో తక్కువ రోజుల కారణంగా వృద్ధి అత్యధికంగా నమోదైంది. విలువ పరంగానే కాకుండా సంఖ్యా పరంగా కూడా యూపీఐ లావాదేవీలు 11 శాతం పెరిగి 2,039 కోట్ల నుంచి 2,264 కోట్లకు చేరుకున్నాయి. 2016, ఏప్రిల్‌లో యూపీఐ వ్యవస్థ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి నమోదైన అత్యధిక లావాదేవీల సంఖ్య, విలువ ఇవే కావడం విశేషం. ఇక, మొత్తం 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లావాదేవీల విలువ 21 శాతం మేర పెరిగి, రూ. 314.23 లక్షల కోట్లకు చేరుకుంది. అదేవిధంగా, లావాదేవీల సంఖ్య కూడా 30 శాతం వృద్ధి చెంది, 24,161.6 కోట్లకు పెరిగాయి.

# చంద్రుని మీదకి దూసుకెళ్లిన ఆర్టెమిస్ -2

మొదటి పేజీ తరువాయి

నాసాకు చెందిన అత్యంత శక్తివంతమైన Space Launch System (SLS) రాకెట్ సహాయంతో ఓరియన్ క్యాప్సూల్ వ్యోమగాములను మోసుకెళ్తూ అంతరిక్షంలోకి ప్రవేశించింది. లాంచ్ సక్సెస్ అయినట్లు, వ్యోమగాములు క్షేమంగా ఉన్నట్లు నాసా అధికారికంగా ధృవీకరించింది.

ఈ చారిత్రాత్మక యాత్రలో నలుగురు ధైర్యవంతులైన వ్యోమగాములు భాగస్వాములయ్యారు. కమాండర్ రీడ్ వైస్‌మన్ నేతృత్వంలో పైలట్ విక్టర్ గ్లోవర్, మిషన్ స్పెషలిస్ట్ క్రిస్టినా కోచ్ (నాసా) మరియు కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్ ఈ ప్రయాణంలో ఉన్నారు. వీరి ప్రధాన లక్ష్యం చంద్రుడి ఉపరితలానికి అత్యంత సమీపంగా వెళ్లి, జాబిల్లిని చుట్టి తిరిగి భూమికి చేరుకోవడం. సుమారు 10 రోజుల పాటు సాగే ఈ మిషన్ ద్వారా ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లోని లైఫ్ సపోర్ట్, కమ్యూనికేషన్, ఇతర కీలక వ్యవస్థలను అంతరిక్షంలో పరీక్షించనున్నారు.

# పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు..

## రెండో దశ నోటిఫికేషన్ విడుదల

| ఎన్నికల ప్రక్రియ | మొదటి దశ (152 సీట్లు) | రెండో దశ (142 సీట్లు) |
|---|---|---|
| గెజిట్ నోటిఫికేషన్ | మార్చి 30, 2026 | ఏప్రిల్ 2, 2026 |
| నామినేషన్ల గడువు | ఏప్రిల్ 6, 2026 | ఏప్రిల్ 9, 2026 |
| నామినేషన్ల పరిశీలన | ఏప్రిల్ 7, 2026 | ఏప్రిల్ 10, 2026 |
| ఉపసంహరణ గడువు | ఏప్రిల్ 9, 2026 | ఏప్రిల్ 13, 2026 |
| పోలింగ్ తేదీ | **ఏప్రిల్ 23, 2026** | **ఏప్రిల్ 29, 2026** |
| ఫలితాల వెల్లడి | మే 4, 2026 | మే 4, 2026 |

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఇప్పటికే మొదటి దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా.. అసెంబ్లీ ఎన్నికల సందడి కొనసాగుతోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గెజిట్ ప్రకారం, రెండో దశ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కీలక తేదీలు ఖరారయ్యాయి. ఈ దశలో భాగంగా నిర్దేశిత నియోజకవర్గాల్లో ఏప్రిల్ నెలాఖరులో పోలింగ్ జరగనుంది. ఈ రెండో దశ షెడ్యూల్ ప్రకారం.. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఏప్రిల్ 9, ఏప్రిల్ 29న పోలింగ్, మే 6 లోపు మొత్తం ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈసారి బెంగాల్ ఎన్నికలను కేవలం రెండు దశల్లోనే ముగించాలని ఈసీ నిర్ణయించడంతో రాజకీయ పార్టీలు తమ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశాయి. మొదటి దశలో 152 స్థానాలకు, రెండో దశలో 142 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

నోటిఫికేషన్ ప్రధానాంశాలు

రెండో దశలో భాగంగా నోటిఫై చేసిన నియోజకవర్గాల్లో పటిష్ట భద్రత నడుమ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని గెజిట్‌లో ఆదేశించారు. బెంగాల్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని తృణమూల్ కాంగ్రెస్, సత్తా చాటాలని బీజేపీ మరియు లెఫ్ట్–కాంగ్రెస్ కూటమి వ్యూహాలు రచిస్తుండటంతో ఈ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి.

# తెలంగాణ ఎక్సైజ్‌కు రికార్డు ఆదాయం..

## హిస్టరీలో ఫస్ట్ టైమ్ రూ.40,209 కోట్లకు చేరిక

మొదటి పేజీ తరువాయి

2018–19 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.20,859 కోట్లుగా ఉండగా, కేవలం ఏడు సంవత్సరాల్లోనే ఇది రెట్టింపు స్థాయికి చేరుకోవడం విశేషం.గత ఆర్థిక సంవత్సరం రూ.37,487 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడు రూ.40,209 కోట్ల ప్రాఫిట్ వచ్చింది. అంటే గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా రూ. 2,722 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఇది సుమారు 7 శాతం వృద్ధిని సూచిస్తోంది.

లిక్కర్ వర్సెస్ బీరు అమ్మకాలు..

2025–26 ఆర్థిక సంవత్సరంలో లిక్కర్ అమ్మకాలు స్వల్పంగా పెరగ్గా, బీరు అమ్మకాలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. లిక్కర 382.91 లక్షల కేసుల అమ్మకాలు జరిగ్గా.. బీరు 387.34 లక్షల కేసుల అమ్మకాలు జరిగాయి. కాగా, ఏడాదిలో 536.13 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరగడం గమనార్హం. ఈ మొత్తం ఏడాదిలో డిసెంబర్ నెలలో అత్యధికంగా రూ.5,051 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని 2,620 లిక్కర్ షాపుల ద్వారా సంవత్సరానికి రెంటల్ ఫీజు రూపంలో రూ.1,771 కోట్ల ఆదాయం వస్తోంది. అలాగే 1,214 బార్ల ద్వారా రూ. 549 కోట్లు సమకూరుతున్నాయి. ఈ ఏడాది కొత్త షాపుల కోసం వచ్చిన 95,628 దరఖాస్తుల ద్వారానే ప్రభుత్వానికి అదనంగా రూ.2,869 కోట్లు ఆదాయం లభించింది.

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎక్సైజ్ ఆదాయ ప్రస్థానం ఇలా..

2015–16: రూ. 12,706 కోట్లు
2017–18: రూ. 17,597 కోట్లు
2021–22: రూ. 30,783 కోట్లు
2023–24: రూ. 37,675 కోట్లు
2025–26: రూ. 40,209 కోట్లు

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు భారీ ఊరట..

## రూ. 7,059 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్!

న్యూస్ డెస్క్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఉపశమనం కలిగించింది. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బకాయిల చెల్లింపులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిధుల లభ్యతను సమీక్షించి, ప్రాధాన్యత క్రమంలో బకాయిలు విడుదల చేసేలా కసరత్తు పూర్తి చేశారు. ఇందులో భాగంగా మొత్తం రూ. 7,059 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆర్థిక శాఖ నిర్ణయించింది. ఈ నిధులతో ఉద్యోగులకు సంబంధించిన పీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ బిల్లుల వంటి అత్యవసర చెల్లింపులు జరగనున్నాయి.

ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే చెల్లింపుల ప్రక్రియను ఆర్థిక శాఖ ప్రారంభించినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగ కుటుంబాలకు పెద్ద ఊరట లభించినట్లయింది. గత కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డీఏ అరియర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఈ నిధుల ద్వారా దశలవారీగా అందనున్నాయి. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, పారదర్శకంగా చెల్లింపులు జరుగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# రేవంత్ సర్కార్ లెక్క తప్పింది

## నిధుల మళ్లింపుపై కాగ్ అభ్యంతరాలు

మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా.. సింగిల్ నోడల్ ఏజెన్సీల (ఎస్ఎన్ఏ) వద్ద ఉన్న నిధులపై వచ్చిన రూ. 13.51 కోట్ల వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వం సరిగా వర్గీకరించలేదని కాగ్ ఆడిట్‌లో స్పష్టమైంది. ప్రాజెక్ట్ అమలు చేసే సంస్థలు ఈ మొత్తాన్ని సంబంధిత రెవెన్యూ రిసీట్స్ సెక్షన్ కింద కాకుండా.. ఇతర ఖాతాల కింద జమ చేసినట్లు గుర్తించింది. అయితే గత కొన్నేళ్లుగా లెక్కలను పరిశీలిస్తే.. 2018–2019 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,337 కోట్ల రెవెన్యూ మిగులును తెలంగాణ నమోదు చేసింది. 2022–2023లో రూ. 5,943 కోట్లు.. 2023–2024లో రూ. 779 కోట్లుగా ఉంది. కరోనా మహమ్మారి సమయంలో 2020–2021లో కారణంగా రూ. 22,200 కోట్ల భారీ రెవెన్యూ లోటు ఏర్పడినప్పటికీ.. ఆ తర్వాత ఏడాది 2021–2022లోనే కోలుకుని రూ. 5,943 కోట్ల రెవెన్యూ మిగులును సాధించింది.

# కంచనపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహణ





రఘునాథపల్లి, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం కింద గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో గ్రామ పెద్దలు, అధికారులు గ్రామ అభివృద్ధి ప్రాముఖ్యతపై మాట్లాడారు. అనంతరం గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా తాగునీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి, కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలు గ్రామస్థులు ప్రస్తావించారు. ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామంలో స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. యువత గ్రామాభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని పెంచేందుకు ముందుకు రావాలని అధికారులు సూచించారు. గ్రామంలో విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికారులు గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలు మరియు అధికారులు కలిసి పనిచేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా భవిష్యత్ అభివృద్ధి పనుల కోసం ప్రణాళికలు రూపొందించారు. గ్రామంలోని అత్యవసర అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజలు తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి అవకాశం కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ గ్రామసభ గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలపరిచే విధంగా సాగింది.

# చర్లపాలెం గ్రామంలో రోడ్డు భద్రత సదస్సు - పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం





తొర్రూరు, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): చర్లపాలెం గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత సదస్సు కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన "నో ఎలిమెట్ – నో ఎంట్రీ" కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ , తొర్రూర్ సీఐ గణేష్ తొర్రూరు ఎస్సై ఉపేందర్,రెండవ ఎస్ .ఐ శివరామకృష్ణ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. గ్రామ స్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని నిపుణులు సూచిస్తున్నారు గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్ ఉపసర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి పెరటి యాకూబ్ రెడ్డి , మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత వార్డు సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు సేవించి వాహనాలు నడిపే వారికి కఠినంగా వ్యహరిస్తామని "నో ఎలిమెట్ – నో ఎంట్రీ" అమలు చేయబడింది. అలాగే చర్లపాలెం గ్రామంలో గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవగాహన కల్పించడం మరియు పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. గ్రామ స్థాయిలో ప్రజలు, పోలీసులు కలిసి పనిచేస్తే గంజాయి వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నియంత్రించవచ్చని కూడా అధికారులు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంచి స్పందన తెలిపారు. రోడ్డు భద్రతతో, పాటు గంజాయి నిర్మూలన లక్ష్యంగా చర్లపాలెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

### ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేపించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

### దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

### -ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి గ్రామసభ బలమైన వేదిక-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,






మహబూబాబాద్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రజాపాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గురువారం దంతాలపల్లి మండల కేంద్రం, పెద్ద ముప్పారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన గ్రామసభకు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రజా పాలన లోనిగ్రామ సభలకు హాజరు అయ్యారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మున్సిపల్ కార్యాలయం, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, మరిపెడ మండల కేంద్రాలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి గ్రామసభను ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపీడీవో వినిపించగా, గ్రామ పంచాయతీ పూర్తి సమగ్ర నివేదికను పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అన్ని విభాగాల సిబ్బంది వారి వారి శాఖల ప్రగతి నివేదిక సభలో వివరించారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారులు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు వెల్లడించారు. జిల్లాలోనీ (18) మండలాలు, (5) మున్సిపాలిటీలు (98) వార్డుల ప్రత్యేక అధికారులు, (482), గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో కలిసి ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు అభివృద్ధి పథకాల వీడియో సందేశం ద్వారా, క్షేత్రస్థాయిలో సమగ్ర నివేదికలు చదివి వినిపించి గ్రామసభలను నిర్వహించారు, ఇనుగుర్తి మండల కేంద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, హాజరయ్యారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు,నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రతి సమస్య పరిష్కారానికి బలమైన వేదిక గ్రామసభ అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి ఎం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు, గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు, వాణిజ్య పంటల వైపు రైతులను ఆకర్షించాలని, ఆయిల్ ఫామ్, సాగు లాభదాయకంగా ఉందన్నారు, అంతర్ పంటల ద్వారా రైతులకు అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు, నానో యూరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతిప్రణాళిక గ్రామసభలు



ఇనుగుర్తి, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతిప్రణాళికల లో భాగంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి సమస్య పరిష్కారానికి బలమైన వేదిక గ్రామసభ ఉంటుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని గ్రామస్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు మరియు వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇల్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,వైద్య సేవలు తదితర పథకాల అమలు తీరును వివరించారు. అనంతరం గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకొని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్లు,వైస్ చైర్మన్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు,రైతులు, మహిళా సంఘాల సభ్యులు,వివిధ శాఖల అధికారులు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా మహా ఊరేగింపు

### దేగల సతీష్ బాబు



కుత్బుల్లాపూర్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): గాజులరామారం లో హనుమాన్ విజయోత్సవం, జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా ఊరేగింపు కార్యక్రమం జగద్గిరిగుట్ట సాల్సిర్ హనుమాన్ మందిరం నుండి ప్రారంభమై, శ్రీనివాసనగర్, చంద్రగిరి నగర్, ఉషోదయ కాలనీ, షాపూర్ నగర్, చింతల్, ఐడీపీఎల్ ప్రాంతాల మీదుగా తిరిగి జగద్గిరిగుట్ట సాల్సిర్ హనుమాన్ మందిరానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో డెగల సతీష్ బాబు, గురుప్రసాద్, గడిల సాయి కుమార్ , సాయి పంతులు పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహా ఊరేగింపులో లక్షలాది హిందూ భక్తులు, హిందూ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం విశేషం. కార్యక్రమం ప్రశాంతంగా, పవిత్రంగా జరగడం చాలా సంతోషకరం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి హిందూ బంధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానుఅని డెగల సతీష్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో పలు కాలనీవాసులు తదితరులు

# మీ సేవ'కు అంతరాయం

### 3 నుంచి 5 వరకు సేవల నిలుపుదల

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో మీ సేవ ఆన్లైన్ సేవలకు, తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు, జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఏప్రిల్ 3 సాయంత్రం 5గంటల నుంచి, 5వ తారీకు ఉదయం 8 గంటల వరకు. నిర్వహణ పనులు, సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్ గ్రేడ్, సాంకేతిక సమస్యల, నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నారని . ఈ సమయంలో సంబంధిత, విభాగాలకు చెందిన, ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు, తాత్కాలికంగా పనిచేయవని, ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే, వినియోగించుకోవాలని సూచించారు. నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి, చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించ డంలో, భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంత మైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు, ఈ నిర్వహణ ఉపయో గపడుతుందని కలెక్టర్ తెలిపారు.

## గుండుమాల్ రైతు వేదికలో ఉత్సాహంగా సంత వేలంపాటలు - భారీ ధరలకు కైవసం



నారాయణపేట, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):గుండుమాల్ మండలంలోని రైతు వేదికలో తైబజార్ మరియు మేకల సంత నిర్వహణలో భాగంగా వేలంపాట కార్యక్రమం అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేలంపాటలో మొత్తం 25 మంది సభ్యులు పాల్గొనాల్సి ఉండగా, 24 మంది హాజరై పాల్గొన్నారు. మేకల సంత వేలంపాట రూ. 6,91,166 నుండి ప్రారంభమై, చివరకు రూ. 16,10,000కు బోయిని వెంకటయ్య దక్కించుకున్నారు. అలాగే కూరగాయల సంత వేలంపాట రూ. 1,42,450 నుండి ప్రారంభమై, రూ. 2,75,000కు కోటికే వెంకట్రాములు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎం.పి.డి.ఓ, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, పారదర్శకంగా కొనసాగింది.

## అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం



ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది . గురువారం మధ్యాహ్నం ప్రారంభమైన సమావేశంలో అమరావతి బిల్లుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో టీడీపీ, బీజేపీ, శివసేన, కాంగ్రెస్ ,ఆప్, జేడీయూ, బీఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు.

దాదాపు మూడు గంటల పాటు జరిగిన చర్చల అనంతరం రాజ్యసభ చైర్మన్ , భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బిల్లుకు మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకు బిల్లుకు ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఏపీ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ తరుపున వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అమరావతి పేరిట డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాజధాని అభివృద్ధికి ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించగా లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. మరో 50 వేల ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారని ఇందుకు మరో లక్ష కోట్లు అవసరమని , ఇంత పెద్ద ఎత్తున నిధుల సమీకరణ సాధ్యమయ్యే పనేనా అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. బిల్లును వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ..వాకౌట్ చేసిన వైసీపీ



ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. మధ్యాహ్నం ప్రారంభమైన సమావేశంలో అమరావతి బిల్లుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ, బీజేపీ, శివసేన, కాంగ్రెస్,ఆప్, జేడీయూ తదితర పార్టీలకు చెందిన బిల్లుకు మద్దతు తెలిపారు.

చర్చల్లో వైసీపీ తరుపున వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అమరావతి పేరిట డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాజధాని అభివృద్ధికి ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించగా లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. మరో 50 వేల ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారని ఇందుకు మరో లక్ష కోట్లు అవసరమని , ఇంత పెద్ద ఎత్తున నిధుల సమీకరణ సాధ్యమయ్యే పనేనా అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. బిల్లును వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మాట్లాడుతూ విభజన సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇంకా నెరవేర్చ లేదని, అన్ని హామీలు నెరవేర్చలిందేనని తెలిపారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12 ఏళ్ల తరువాత ఆస్తు పంపకం పూర్తి కాలేదని తెలిపారు. గత సీఎం మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారని తెలిపారు.

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో మరో ట్విస్ట్




ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో తాజాగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బాధితురాలు హర్షవీణ ప్రత్యక్షమయ్యారు. టీడీపీ ముఖ్యనేత ముక్కా రూపానందరెడ్డి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో తన సమస్యను నేరుగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

న్యాయం చేయండి

ఈ సందర్భంగా హర్షవీణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలో తనకు న్యాయం జరిగేలా సహకరించాలని ముక్కా రూపానందరెడ్డిని కోరారు. తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఈ వివాదంలో బాధితురాలు నేరుగా టీడీపీ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరడం సరికొత్త ట్విస్ట్‌గా మారింది.

## పిన్నెల్లిని పరామర్శించిన అంబటి పోలీసులు, సర్కార్‌పై తీవ్ర వ్యాఖ్యలు





ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పల్నాడు జిల్లాలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు వైసీపీ నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంబటి రాంబాబు ప్రభుత్వం మరియు పోలీసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయ కక్షతోనే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని కూటమి ప్రభుత్వం 98 రోజుల పాటు జైలులో ఉంచిందని ఆరోపించారు. గుండ్లపాడు ఘటనలో ఒక వర్గానికి చెందిన వారు మరొక వర్గాన్ని హత్య చేసినప్పటికీ, ఆ కేసులో పిన్నెల్లి సోదరులను అక్రమంగా ఇరికించారని పేర్కొన్నారు అంబటి..

=ఋఃు చాశ్రీంశీ: ఔుతీఋఅస్త్రుశ్రీ: ఐనవోలులో విషాదం.. స్విమ్మింగ్ పూల్‌లో తల్లి, ఇద్దరు కుమార్తెలు అనుమానాస్పద మృతి..

రాజకీయంగా తమకు అడ్డుగా ఉన్నారని భావించి టీడీపీ నాయకులు పిన్నెల్లి సోదరులపై తప్పుడు మర్డర్ కేసులు పెట్టారని విమర్శించారు అంబటి. ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు జూలకంటి బ్రహ్మారెడ్డి కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. అయితే, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తన ఇంటిపై 7 గంటల పాటు దాడి జరిగినప్పటికీ పోలీసులు స్పందించలేదని, తాను హత్యాయత్నం నుంచి తప్పించుకున్నానని పేర్కొన్నారు. కొంతమంది ఐపీఎస్ అధికారులు అధికార నాయకులకు బానిసల్లా పనిచేస్తున్నారని, పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే తలుపులు వేసుకుని నిరసన తెలిపే స్థితికి ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఘటనపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇక, ఎక్కడైనా శవం కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. ఈ కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శిస్తూ, జగన్ నేతృత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## ట్రావెల్స్ బస్సులపై కొత్త ఆంక్షలు... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం !




ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ట్రావెల్స్ బస్సులపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రావెల్స్ బస్సుల పన్నును తగ్గిస్తున్నట్లు తాజాగా ఏపీ రవాణా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ట్రావెల్స్ బస్సుల పన్నును త్రైమాసికానికి సీటుకు రూ. 4,000 నుంచి రూ. 2500లకు తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సులను ఏపీకి తీసుకురావాలని కోరారు. ఏపీలో రీ-రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో అఖిల భారత పర్యాటక బస్సుల యజమానుల సంఘ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా కొన్ని కీలక ఆదేశాలు కూడా జారీ చేశారు.

సరుకుల రవాణాకు నో-పర్మిషన్

బస్సుల్లో సరకు రవాణా అస్సలు అనుమతించకూడదని హెచ్చరించారు రాంప్రసాద్ రెడ్డి. కేవలం ప్రయాణికులకు సంబంధించిన లగేజ్ మాత్రమే తీసుకువెళ్లాలని సూచనలు చేశారు. ఈ విషయంలో రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న 700 వరకు బస్సులను ఏపీకి తీసుకువచ్చి రీ-రిజిస్ట్రేషన్ చేయాల్సిన బాధ్యత బస్సుల యాజమాన్యాల పైన ఉందని స్పష్టం చేశారు. ఇక ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఆఫర్ నేపథ్యంలో.. తమ బస్సులను ఏపీకి తీసుకువస్తామని..రీ-రిజిస్ట్రేషన్ చేసుకుంటామని బస్సుల యాజమానుల సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

## బస్సులో భారీగా మంటలు చెలరేగి వ్యక్తి సజీవ దహనం



ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తిరుపతి జిల్లాలో ఘోరం జరిగింది. ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి సజీవ దహనం కాగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి జిల్లా బాలాయపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మంటలను అదుపు చేశారు. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన బస్సు ఘటనల మాదిరిగా మరోసారి సైతం జరగడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రాణ నష్టం భారీగా జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

### ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు ఎంత తాగేశారంటే..?




ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు జరిగిన విక్రయాలను పరిశీలిస్తే, ముఖ్యంగా బీర్ మరియు భారతీయ తయారీ మద్యం (ఐఎంఎల్) అమ్మకాలు భారీగా పెరిగాయి. దీంతో మొత్తం సేల్స్ విలువలో స్పష్టమైన వృద్ధి నమోదైంది. గణాంకాల ప్రకారం, ఐఎంఎల్ విక్రయాలు 362 లక్షల కేసుల నుంచి 414 లక్షల కేసులకు పెరిగి 14.59 శాతం వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు బీర్ విక్రయాలు మాత్రం 136 లక్షల కేసుల నుంచి 232 లక్షల కేసులకు పెరిగి 70.29 శాతం భారీ పెరుగుదల సాధించాయి. ఈ పెరుగుదలతో మొత్తం మద్యం అమ్మకాల విలువ రూ.29,440 కోట్ల నుంచి రూ.31,237 కోట్లకు చేరి 6.11 శాతం వృద్ధి నమోదు అయ్యింది.

అయితే, అమ్మకాలు పెరిగినప్పటికీ, ప్రభుత్వానికి వచ్చే మొత్తం ఆదాయం ఆశించినంతగా పెరగలేదు. మద్యం సేల్స్ ద్వారా వచ్చిన రెవెన్యూ రూ.24,734 కోట్ల నుంచి రూ.25,727 కోట్లకు పెరిగి 4.01 శాతం వృద్ధి సాధించింది. కానీ, ఎల్ఎఫ్ మరియు ఇతర విభాగాల ఆదాయం రూ.4,112 కోట్ల నుంచి రూ.3,316 కోట్లకు పడిపోయి 19.37 శాతం తగ్గింది. ఈ ప్రభావంతో మొత్తం ఆదాయం రూ.28,846 కోట్ల నుంచి రూ.29,042 కోట్లకు మాత్రమే పెరిగి 0.68 శాతం స్వల్ప వృద్ధి నమోదైంది.

తక్కువ ధరల మద్యం అమ్మకాలు పెరగడం కూడా ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపింది. ముఖ్యంగా రూ.99 ధర ఉన్న 180 మిల్లీ లీటర్ బాటిళ్ల వినియోగం పెరగడంతో సుమారు రూ.442 కోట్ల మేర ఆదాయం తగ్గినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ప్రముఖ బ్రాండ్ల ధరలు తగ్గించడంతో మరో రూ.972 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. గత సంవత్సరంతో పోలిస్తే 180 మిల్లీ లీటర్ బాటిల్ సగటు ధర రూ.180 నుంచి రూ.160కి తగ్గడం కూడా ఆదాయంపై ప్రభావం చూపింది. అలాగే గత ఆర్థిక సంవత్సరంలో లభించిన సుమారు రూ.1,900 కోట్ల నాన్-రీఫండబుల్ ఫీజులు ఈసారి లేకపోవడం వల్ల కూడా రెవెన్యూలో తగ్గుదల కనిపించింది. అయినప్పటికీ, మొత్తం గణాంకాలు రాష్ట్రంలో మద్యం వినియోగం గణనీయంగా పెరుగుతోందని స్పష్టంగా సూచిస్తున్నాయి. ఇది ఒకవైపు ప్రభుత్వ ఆదాయానికి కొంత మేర ఉపయోగపడుతుండగా, మరోవైపు సామాజిక, ఆరోగ్యపరమైన అంశాలపై చర్చకు దారితీస్తోంది.

## మళ్లీ అలా కలలో కూడా జరగదు : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ఏపీ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయమని అనంతపురం జిల్లా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన వేళ ఆమె స్పందించారు. గురువారం ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఈ దివ్య ముహూర్తం ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశరేపిందన్నారు. అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడిందని, ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారని ఎమ్మెల్యే బంగారు శ్రావణి శ్రీ హెచ్చరించారు.

ఇంతకాలం మభ్యపెట్టి..

ఇంతకాలం అమరావతి రైతులను మభ్యపెట్టి, రాజధానిపై అప్రజాస్వామిక ప్రయోగాలు చేసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం కలలో కూడా జరగదని బంగారు శ్రావణి శ్రీ జోస్యం చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టమైందని, అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదన్నారు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడానికి పోరాడిన సీఎం చంద్రబాబు దూరదృష్టి, పాలనాపరమైన అంకితం చాలా గొప్పదని ప్రశంసించారు. అమరావతి చట్టబద్ధత కోసం మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు

విభజన బాధల నుంచి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు ఈ రోజు అని ఎమ్మెల్యే శ్రావణి పేర్కొన్నారు. ఇది కేవలం నగరం కాదని, ఆంధ్రుల ఆత్మగౌరవం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైందని చెప్పారు. అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చేసిందన్నారు. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుందనడంలో సందేహం లేదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభ

## పాల్గొన్న జిల్లా ఎస్ పి నరసింహ ఐపిఎస్

సూర్యాపేట/చివ్వెంల, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా, చివ్వెంల మండలం తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నందు, ముందుగా గ్రామ పరిపాలన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామం యొక్క అభివృద్ధి, గ్రామ చరిత్ర, ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారుల వివరాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని,గ్రామ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని గ్రామసభ నిర్వహణ అధికారులు గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ఉద్యమ, కరపత్రాలను గ్రామస్తులతో కలిసి జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. రోడ్డు నియమ నిబంధనలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను గ్రామస్తులకు, విద్యార్థులకు యువతకు, అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి పరణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈరోజు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, ఈ గ్రామసభ గ్రామ అభివృద్ధికి దిక్సూచిగా ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి కావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలను క్రింది స్థాయి గ్రామస్తుల వరకు ప్రతి పేదకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో, రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని, ప్రజల రక్షణలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీసులు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని మంచివారికి, మిత్రులుగాను చెడ్డవారి పట్ల చట్టాన్ని అమలు చేసే, వారిగాను ఉంటామని అన్నారు. ప్రజలు శాంతి సామరస్యాలతో ఉండాలని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలకు గొడవలు పెట్టుకోవడం, దాడులు చేసుకోవడం చేసుకోవద్దని తెలిపారు, సమస్యలను సామరస్యంగా పెద్దమనుషుల సమక్షంలో చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని కోరారు. సామాజిక అంశాల గురించి సామాజిక భద్రత గురించి పౌరుల సత్ప్రవర్తన గురించి చట్టాల అమలు గురించి జిల్లాలో పోలీసు ప్రజా భరోసా. కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 300కు పైగా గ్రామాలలో,గ్రామస్తులను చైతన్యపరిచామని తెలిపారు. ఈ పోలీసు ప్రజా భరోసా ద్వారా చెడు ప్రవర్తన కలిగిన వారిలో మార్పు తేవడానికి, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో సమాజాన్ని పీడిస్తున్న అంశాలు రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలు వీటిని నివారించాలంటే అవగాహన అప్రమత్తతే ముఖ్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నిర్మూలించి, రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్క ప్రాణం పోకూడదని, ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమ కార్యక్రమం, తీసుకురావడం జరిగిందని దీనిలో భాగంగా ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రయాణ సమయంలో డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, రోడ్లపై ఉన్న పరిస్థితులను, ప్రమాదాలను అంచనా వేసి ముందుకు సాగాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.మరో ప్రధాన అంశం సైబర్ మోసాలు, ఎక్కడో సుదూర



ప్రాంతంలో ఉన్న సైబర్ మోసగాడు, ప్రజల యొక్క అత్యాశను, అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకొని ఆర్థిక నష్టం కలిగిస్తున్నాడు, గతంలో ఒక దొంగతనం చేయాలంటే ఇంట్లో చొరబడి వస్తువులు దొంగతనం చేసేవాడు, ఇప్పుడు సైబర్ మోసగాడు మన చేతిలో ఉన్న సెల్ ఫోన్లు, ఆయుధంగా చేసుకుని మెసేజ్ ల రూపంలో ఫోన్ కాల్స్ రూపంలో,మన యొక్క సమాచారాన్ని దొంగిలించి డబ్బు దోచేస్తూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నాడు. దీనిని నివారించాలంటే అవగాహన అప్రమత్తత మార్గమని ఎస్పీ సూచించారు.మన సమాజాన్ని మన యువతను, మన పిల్లలను మన ఆరోగ్యాలను పీడిస్తున్న, మరో అంశం డ్రగ్స్ మాదకద్రవ్యాలు, ఈ డ్రగ్స్ వల్ల యువత శక్తిని కోల్పోయి, అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఈ గంజాయి గ్రామాలకు పాకి మన పిల్లలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు, గంజాయి లేని, గ్రామాలుగా డ్రగ్స్ రహిత గ్రామాలుగా,తీర్చిదిద్దడం గ్రామ పౌరులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని, గుర్తు చేశారు. ఈ డ్రగ్స్ మత్తులో నేరాలకు పాల్పడుతూ, అఘాత్యాలకు పాల్పడుతూ, బంధం తెంచేసుకుంటున్నారు, మహిళలపై, పిల్లలపై, వృద్ధులపై దాడులు సైతం చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామాలలో గంజాయికి సంబంధించిన సమాచారం ఉన్నా, గాంజాయి సేవించేవారు ఉన్న అలాంటి సమాచారాన్ని పోలీసు వారికి డయల్ 100 కు, టోల్ ఫ్రీ 1908 కి సమాచారం ఇవ్వాలని, వీటిని నిర్మూలనకు పోలీసులతో భాగస్వామ్యం కావాలని, సూచించారు. డ్రగ్స్ ను నిర్మూలించకపోతే మన యువతను చిన్నాభిన్నం చేసి భవిష్యత్తులో పెనుముప్పుగా మారుతుందని గుర్తు చేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు వీరి భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత,ఇస్తుంది అన్నారు, మహిళలపై దాడులు చేస్తే, అలాంటి వారిపై కఠిన చట్టాలను అమలు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు మనకు ప్రత్యక్ష దైవాలని వారిని గౌరవించాలని, వృద్ధాప్యంలో వారికి ఆసరాగా ఉంటూ, పోషణ చూడాలని అన్నారు. పిల్లలకు వికాసం కల్పించాలని వెట్టి చాకిరికి గురి చేయకూడదని కోరారు. మహిళలు, పిల్లల భద్రతలో జిల్లా పోలీస్ షీ టీమ్స్, పోలీస్ భరోసా సెంటర్ పనిచేస్తున్నాయన్నారు. మహిళల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఇబ్బందులకు,గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నందు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేష్, గ్రామ సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ వెంక రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నరసింహ చారి, వార్డు సభ్యులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దయాకర్, గ్రామ కార్యదర్శి కవిత, హౌసింగ్ ఏఈ ప్రేమలత, మెడికల్ ఆఫీసర్ మణికంఠ, గ్రామ పోలీసు అధికారి కృష్ణయ్య, గ్రామ పౌరులు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## గుండుమాల్ గ్రామ సభ ఘనంగా నిర్వహణ

### - ప్రజా సమస్యలపై చర్చలు, పరిష్కారానికి అధికారుల హామీ



నారాయణపేట, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): గుండుమాల్ గ్రామ పంచాయతీలో గ్రామ సభ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి సర్పంచ్ శైలమ్మ అధ్యక్షత వహించారు. హతిక్ స్పెషల్ ఆఫీసర్ మరియు ఫిషరీస్ శాఖ నుండి ప్రత్యేక అతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ భాస్కర స్వామి, ఆర్.ఐ. వెంకట్ రాములు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సాయిప్రకాష్ రెడ్డి, ఎలక్ట్రికల్ శాఖ ఏఈ భానోదయ్, వ్యవసాయ శాఖ ఏఈఓ హర్షవర్ధన్, ఉపాధి హామీ ఏపీఓ వీరేష్, ఐసిడిఎస్ ఈసీ లక్ష్మి, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సమావేశంలో హాజరై గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మంజూరైన నిధుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన మరియు చేపట్టబోయే పనులపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ఈ గ్రామ సభ సమావేశం కీలకంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## రైతులకు కూరగాయల విత్తనాల పంపిణీ




ములుగు, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల విత్తనాల మినీ కిట్లు పంపిణీ చేశారు. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నుంచి అందిన ఈ విత్తనాలను హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్ 45 మంది రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులంతా కూరగాయల సాగు వైపు మళ్లాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో కూరగాయల సాగు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. అలాగే ఆయిల్ పామ్ సాగు ద్వారా ఎకరానికి సుమారు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ కాక రంజిత్, రైతులు సారయ్య, గజ్జెల ప్రసాద్, చెర్ప రవీందర్, గజ్జెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 48 వ డివిజన్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్

ఖమ్మం, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 48 వ డివిజన్ మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన, సభలో ప్రభుత్వ కార్యక్రమాలు వివరిస్తున్న 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు అల్లె సాయికిరణ్ మాట్లాడుతూ, ఈ గ్రామ సభల్లో ప్రజాస ప్రజల సమస్యలు ప్రజల అవసరాలు ప్రజలకు గ్యాస్ మరియు పింఛన్లు వస్తున్నాయా లేదా అని వాటిపై చర్చించడం జరిగిందని. ఈ సందర్భంగా అల్లే సాయికిరణ్ తెలియజేసినాడు. అదేవిధంగా 48వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని జరుగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆశీస్సులతో, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ ముందంజలో ఉంటుందని, ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, ఎస్. కె జహీర్, వారణాసి, శివ గొడుగు, మలుసూరు, మిచ్చిన్ రామకృష్ణ, షాముద్దీన్, యాకూబ్ పాషా, సారంగపాణి మరియు మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ స్పెషల్ ఆఫీసర్ రజిని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ఉమేష్ డివిజన్ జవాన్ బంగారి,ల మరియు మున్సిపల్ సిబ్బంది కార్మికుల





ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

## మన గ్రామం... మన బాధ్యత




మహబూబాబాద్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): జిల్లా వ్యాప్తంగా 42 గ్రామ పంచాయితీలలో, 13 వార్డులలో హెల్మెట్ ధరించాలనే నియమం 100% అమలు. హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించిన గ్రామస్థులు, వార్డు ప్రజలు.ఏప్రిల్ 2 నుండి జిల్లాలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు మరియు వార్డులలో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 42 గ్రామ పంచాయతీలు మరియు 13 వార్డులలో ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా 100% అమలు చేస్తూ, అన్ని గ్రామాలలో విస్తృతంగా ర్యాలీలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హెల్మెట్ వినియోగంపై చైతన్యం కల్పించారు. నిర్వహించిన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా 100% అమలు చేశారు. గ్రామాల్లోకి హెల్మెట్ లేకుండా ప్రవేశం లేదని సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా, ఇప్పటి వరకు జిల్లాలోని 12 గ్రామాలలో 58 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచడం జరిగింది. ఈ చర్యల ద్వారా గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు, రోడ్డు భద్రత నియమాల అమలుకు కూడా సహకారం అందుతోంది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ పలు గ్రామాలలో సందర్శించి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, యువత, మహిళలు మరియు ప్రతి గ్రామస్థుడికి జిల్లా పోలీస్ శాఖ తరపున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఇక్కడితో ఆపకుండా, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మరిన్ని గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకుని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ విజ్ఞప్తి చేశారు.


## సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధి అరవై గజాలు తెలుగు తల్లి నగర్ లో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ముఖ్యఅతిథిగా హాజరై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గర్వకారణమైన మహా వీరుడు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న, అన్యాయానికి ఎదురు నిలబడి సామాన్య ప్రజల స్వేచ్ఛ, గౌరవం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావుడని అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీ నారాయణ, వరాల వినోద్, తార సింగ్,కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎంఎస్.గౌడ్, సభ్యులు రాజు గౌడ్, రమణ, జి. హెచ్. రాజు, పవన్, వెంకటేష్, సుబ్బా రావు, కరాటే శ్రీను, శ్రీను, సత్యనారాయణ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న చైర్మన్ తదితరులు

### ఘనంగా పంచముఖి నాగేంద్ర స్వామి ఆలయ20వ వార్షికోత్సవం



తొర్రూరు, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి దేవాల యంలో 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం రోజున ఆలయ అర్చకులు ఓలేటిగీతాచార్యులు , యాదగిరాచార్యులు ,నరసింహామూర్తి శర్మ , గన్నవరం ఘనంగా కనుల పండుగ నిర్వహించారు . ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమాల ను ప్రారంభించారు. పంచసూక్తపఠనంతో ,గోక్షిరాభిషేకం పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజ ,మహా నివేదన, మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు. స్వామి వారిని నూతన వస్త్రాలతో పుష్ప మాలతో సుందరంగా అలంక రించారు. అనంతరం అశ్వత్థ నారాయణ కళ్యాణోత్సవం చేపట్టగా, స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం మహాసంకల్పం మొదలగు కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా జరిపారు. ఈ కళ్యాణోత్సవంలో సంగారెడ్డిపేట రాహుల్ హరిత దంపతులు స్వామివారికి నూతన వస్త్రాలను, మాంగల్యాన్ని సమర్పించారు. ఈ కళ్యాణవేడుకల లో మునిసిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ ,కౌన్సిలర్ చకిలేలా అలివేణి ,ఆలయ కమిటీ చైర్మన్ గోపారపు నాగేశ్వరరావు సభ్యులు కల్లూరి నాగేంద్ర చారి ధార నాగ శివప్రసాద్ ,నాగరాజు మణికుమార్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష ప్రసాద వినియోగం చేశారు ఆలయ కమిటీ తరపున చైర్మన్ శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

# వేసవిలో ఎండ వేడి, ఎండ దెబ్బను తప్పించుకోవాలంటే.. జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి

స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వేసవి కాలం మొదలవడంతో వడగాలుల తీవ్రత పెరిగి శరీరంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలు వరుసగా కొన్ని రోజులు కొనసాగితే శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. చెమట పట్టడం, రక్త ప్రసరణ పెరగడం ద్వారా శరీరం చల్లబడేందుకు ప్రయత్నిస్తుంది. అయితే రోజువారీ అలవాట్లలో కొన్ని పొరపాట్లు ఈ ప్రక్రియను మరింత కష్టతరం చేస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం వడగాలులు ముఖ్యంగా వృద్ధులు, పిల్లల్లో మరణాల ముప్పును పెంచడంతో పాటు ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలకు కూడా కారణమవుతాయి. కాబట్టి హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలను నివారించాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు.



**మధ్యాహ్నం తరువాత బయటకు వద్దు..**

వడగాలుల సమయంలో ఎక్కువగా జరిగే పొరపాటు నీరు తక్కువగా తాగడం. చెమట ద్వారా శరీరం ఎక్కువ నీటిని కోల్పోతుంది. ఈ నీటిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. దీని వల్ల తల తిరగడం, తలనొప్పి, అలసట, దృష్టి లోపం వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి రోజంతా తరచుగా నీరు తాగడం అవసరం. అలాగే మధ్యాహ్నం, ఆ తరువాతి గంటలు రోజులో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండే సమయం. ఈ సమయంలో ఎక్కువసేపు బయట గడపడం హీట్ సంబంధిత సమస్యల ముప్పును పెంచుతుంది. వీలైనంత వరకు ఈ సమయంలో బయటకు వెళ్లకుండా, చల్లని ప్రదేశాల్లో ఉండటం మంచిది. అదే విధంగా దుస్తులు కూడా శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. బిగుతైన దుస్తులు, గాఢ రంగులు వేడిని ఎక్కువగా నిల్వ చేస్తాయి. దీంతో చర్మానికి గాలి సరిగా అందదు. తేలికపాటి, లూజ్‌గా ఉండే, లైట్ కలర్ దుస్తులు ధరించడం ద్వారా శరీరం సులభంగా చల్లబడుతుంది.

**ఆహారం మానేయకూడదు..**

అంతేకాకుండా చెమట, కండరాల నొప్పులు, వికారం, తల తిరగడం వంటి లక్షణాలు శరీరం వేడిని తట్టుకోలేకపోతున్న సంకేతాలు. ఈ లక్షణాలను చాలా మంది నిర్లక్ష్యం చేస్తారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి తీవ్రమై హీట్ స్ట్రోక్‌కు దారితీయవచ్చు. కనుక ఈ లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే కాఫీ, మద్యం వంటి పానీయాలు శరీరంలో నీటి నష్టాన్ని పెంచుతాయి. దీంతో డీహైడ్రేషన్ మరింత పెరుగుతుంది. వీటి బదులు నీరు, తాజా జ్యూసులు, ఎలక్ట్రోలైట్ పానీయాలు తీసుకోవడం మంచిది. ఎండలో ఆకలి తగ్గడం సహజం. కానీ పూర్తిగా ఆహారం మానేయడం సరైంది కాదు. శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోతే శక్తి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయలు, నీరు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వంటివి చేయాలి. ఎక్కువ వేడి ఉన్న సమయంలో కఠినమైన వ్యాయామం లేదా శారీరక శ్రమ చేయడం శరీర ఉష్ణోగ్రతను వేగంగా పెంచుతుంది. అవసరమైతే ఉదయం లేదా సాయంత్రం సమయంలో మాత్రమే వ్యాయామం చేయడం సురక్షితమని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు వేడికి ఎక్కువగా ప్రభావితమవుతారు. వీరిని వేడి ప్రదేశాల్లో ఉంచడం, నీరు తాగించకపోవడం ప్రమాదకరం. వీరు ఎప్పుడూ చల్లని ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి.

**వడగాలులతో తీవ్రమైన ముప్పు..**

వడగాలులు ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించవచ్చు. అయితే సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చు. తగినంత నీరు తాగడం, ఎండలో బయటకు వెళ్లడాన్ని తగ్గించడం, సరైన దుస్తులు ధరించడం, శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేసుకుంటే, అధిక ఉష్ణోగ్రతలను శరీరం సులభంగా తట్టుకోగలదు. జీవనశైలిలో ఈ మార్పులు చేసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ కు గురి కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చునని వైద్యులు తెలియజేస్తున్నారు.

# పొగ తాగడం మానేసిన కేవలం వారం రోజుల్లోనే శరీరంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయంటే..?

స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ధూమపానం మానేయడం ఆరోగ్యం కోసం తీసుకునే అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి సంవత్సరం 70 లక్షలకుపైగా మంది పొగాకు వినియోగం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. సిగరెట్లలో వేలాది హానికర రసాయనాలు ఉండి శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే ధూమపానం ఆపిన వెంటనే శరీరం స్వయంగా మరమ్మత్తు ప్రక్రియను ప్రారంభిస్తుంది. కేవలం ఒక వారంలోనే ఆరోగ్యం, శక్తి, శరీర పనితీరులో గణనీయమైన మార్పులు కనిపిస్తాయి. ధూమపానం మానేసిక ఒక్క వారంలోనే శరీరంలో ఎటువంటి మార్పులు చోటుచేసుకుంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.



**ఒకటి, రెండు రోజుల్లో..**

ధూమపానం మానేసిన 1వ రోజు గుండె స్పందన, రక్తపోటులో మెరుగుదల కనిపిస్తుంది. చివరి సిగరెట్ తాగిన 20 నిమిషాలకే గుండె స్పందన, రక్తపోటు సాధారణ స్థాయికి తగ్గడం ప్రారంభమవుతుంది. 24 గంటలలో రక్తంలో ఉన్న కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. దీంతో రక్తంలో ఆక్సిజన్ స్థాయి పెరిగి గుండె, కండరాలు సమర్థంగా పనిచేయడం ప్రారంభిస్తాయి. 2వ రోజు వాసన, రుచి సామర్థ్యం మెరుగుపడుతుంది. రెండవ రోజు నాటికి ధూమపానం వల్ల దెబ్బతిన్న నాడీ చివరలు తిరిగి కోలుకోవడం మొదలవుతుంది. దీంతో వాసన, రుచి గ్రహించే సామర్థ్యం మెరుగుపడుతుంది. ఆహారం రుచిగా అనిపించడం మొదలవుతుంది. అయితే ఈ సమయంలో నికోటిన్ ఉపసంహరణ లక్షణాలైన చిరాకు, తలనొప్పి, ఆందోళన, సిగరెట్ తాగాలనే కోరిక కనిపించవచ్చు.

**3 నుంచి 7వ రోజు వరకు..**

3వ రోజు శ్వాసలో సౌలభ్యంగా ఉంటుంది. మూడవ రోజు నాటికి నికోటిన్ దాదాపు శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ఈ దశలో కోరికలు ఎక్కువగా ఉండొచ్చు. అయినప్పటికీ ఊపిరితిత్తులు కోలుకోవడం ప్రారంభిస్తాయి. బ్రాంకియల్ ట్యూబ్స్ సడలిపోవడంతో శ్వాస తీసుకోవడం కొంత సులభమవుతుంది. శక్తి స్థాయిలు కూడా పెరుగుతాయి. అలాగే 4-5వ రోజుల్లో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. వారంలో మధ్యలో రక్తప్రసరణ మెరుగవుతుంది. రక్తనాళాలు విస్తరించి ఆక్సిజన్ శరీరమంతా సులభంగా చేరుతుంది. నడక లేదా తేలికపాటి పనులు చేయడంలో శ్వాస ఇబ్బంది తగ్గినట్లు అనిపిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఉన్న మ్యూకస్, మలినాలు బయటకు వెళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది, దీనివల్ల దగ్గు రావచ్చు. అదే విధంగా 6-7వ రోజుల్లో ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది. వారాంతానికి ఊపిరితిత్తుల్లో ఉన్న సిలియా (సూక్ష్మ రోమాలు) తిరిగి పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇవి దుమ్ము, విషపదార్థాలు, మ్యూకస్‌ను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందుతాయి.

**మొదట కష్టమైనా సరే..**

ధూమపానం మానేసిన తరువాత శరీరం దెబ్బతిన్న కణజాలాలను పునరుద్ధరించడానికి కృషి చేస్తుంది. ఆక్సిజన్ స్థాయిలు మెరుగవుతాయి. రక్తప్రసరణ బాగుపడుతుంది. రోగనిరోధక శక్తి బలపడుతుంది. మొదటి వారం కాస్త కష్టంగా అనిపించినా, అదే సమయంలో శరీరం వేగంగా కోలుకోవడం ప్రారంభిస్తుంది. ధూమపానం మానిన ప్రతి రోజు గుండె, ఊపిరితిత్తులు, రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడతాయి. మొదటి వారం సవాలుగా ఉన్నప్పటికీ, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల కోసం ఇది కీలకమైన దశ అని వైద్యులు సూచిస్తున్నారు.

# క్రీడలు



## క్రికెట్‌కు సౌతాఫ్రికా ప్లేయర్ రిటైర్మెంట్




స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): దక్షిణాఫ్రికాకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టుకు సంబంధించిన స్టార్ ఆటగాడు రస్సీ వాన్ డెర్ దాసన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేశాడు. ప్రోటీస్ బోర్డు, తన సహచర ఆటగాళ్లు, అండగా నిలిచిన కోచ్ లు, అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు దాసన్. ఆలస్యంగా దక్షిణాఫ్రికా జట్టులోకి వచ్చినప్పటికీ అతి తక్కువ కాలంలోనే పాపులర్ అయ్యాడు. మంచి ప్రదర్శన కూడా కనబరిచాడు దాసన్.

దాసన్ కెరీర్ గణాంకాలు: 37 సంవత్సరాల రస్సీ వాన్ డెర్ దాసన్ దక్షిణాఫ్రికా తరపున ఇప్పటి వరకు 71 వన్డేలు ఆడాడు. ఇందులో 2657 పరుగులు సాధించాడు. అదే సమయంలో 57 టీ20 లలో ప్రాతినిధ్యం వహించాడు. ఈ సందర్భంగా 1406 పరుగులు సాధించాడు. అటు 18 అంతర్జాతీయ టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించిన రస్సీ వాన్ డెర్ దాసన్.. 95 పరుగులు మాత్రమే చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో కూడా తన వంతు పాత్ర పోషించాడు. 2022 ఐపీఎల్ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున బరిలోకి దిగాడు. ఇటు సౌతాఫ్రికా లీగ్ లో ఎంఐ కేప్ టౌన్ తరపున ప్రాతినిధ్యం వహించాడు.

## ఐపీఎల్ 2026లో అరుదైన సంఘటనలు.. అభిమానులను ఆశ్చర్యపరుస్తోన్న ఫలితాలు!




స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులకు అసలైన మజాను అందిస్తున్నాయి. బ్యాటర్ల ధనాధన్ ఇన్నింగ్స్, బౌలర్ల మ్యాజిక్ బౌలింగ్, సూపర్ క్యాచ్‌లతో ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. అయితే తొలి నాలుగు మ్యాచ్‌లలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నాలుగు మ్యాచ్‌లలో ఒకే తరహా ఫలితాలు రావడంపై అభిమానుకు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఐపీఎల్ 2026లోని మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో ఓ ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. అన్ని మ్యాచ్‌ల్లో హోమ్ జట్టు విజయం సాధించాయి. అదే సమయంలో చేజింగ్ చేసిన జట్లే గెలిచాయి. అంతేకాదు ప్రతి మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుని.. విజయం సాధించాడు. ఈ మూడు అంశాలు నాలుగు మ్యాచ్‌ల్లో ఒకేలా పునరావృతం కావడం విశేషం. ఈ మ్యాచ్‌ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఓడిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి.

ఈ తరహా అరుదైన ఫలితాలు క్రికెట్‌లో చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణంగా ప్రతి మ్యాచ్‌లో పరిస్థితులు, పిచ్, జట్టు ప్రదర్శన మారుతూ ఉంటాయి. కానీ ఈసారి మాత్రం నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే విధమైన ఫలితాలు రావడం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. ఐపీఎల్ 2026 ప్రారంభమే ఇలా ఆసక్తికరంగా సాగుతుండటం ఈ సీజన్‌పై మరింత ఉత్కంఠను పెంచుతోంది. ఇక ముందు మ్యాచ్‌ల్లో కూడా ఇలాంటి ట్రెండ్స్ కొనసాగుతాయా లేదా అనే ఆసక్తి అందరిలో నెలకొంది.

## 30 రోజుల్లో 10 టీ20లు.. భారత జట్టు బిజీ షెడ్యూల్ ఇదే



స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రస్తుతం ఐపీఎల్ టోర్నమెంట్ తో బిజీగా ఉన్న భారత క్రికెటర్లు...జూన్ నుంచి ఫుల్ బిజీగా ఉండనున్నారు. ఐపీఎల్ పూర్తికాగానే వరుసగా టీ20లు ఆడనుంది భారత జట్టు. ఈ మేరకు ఇప్పటికే షెడ్యూల్ కూడా ఖరారైంది. ఈ షెడ్యూల్ ప్రకారం 30 రోజుల్లోనే ఏకంగా 10 టీ20 మ్యాచ్ లు ఆడనుంది భారత్.

**30 రోజుల్లోనే ఏకంగా 10 టీ20 మ్యాచ్ లు**

జూన్ 26వ తేదీ నుంచి జూలై 26వ తేదీ మధ్య నెల రోజుల వ్యవధిలో మొత్తం 10 టీ20 మ్యాచ్ లు ఆడేలా షెడ్యూల్ ఫిక్స్ అయింది. జూన్ 26, 28 తేదీలలో ఐర్లాండ్ జట్టుతో రెండు టీ20 లు ఆడనుంది భారత జట్టు. ఆ తర్వాత ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ వెళ్లనుంది. ఈ సందర్భంగా జూలై ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకు ఈ రెండు జట్ల మధ్య ఐదు టీ20 లు ఉంటాయి. ఇక జూలై 23, 25, 26 తేదీల్లో జింబాబ్వేతో కూడా తలపడుతుంది భారత్. అంటే ఓవరాల్ గా 30 రోజుల్లో మొత్తం 10 టీ20లు ఆడనుంది భారత జట్టు.

టీ20 సిరీస్ లు వరుసగా ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ 2026 సందర్భంగా రాణించిన క్రికెటర్లను సెలెక్ట్ చేసేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. వైభవ్ సూర్యవంశీ లాంటి కుర్ర క్రికెటర్లను కూడా అవకాశం దక్కే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ఈ టీ20 మ్యాచ్ ల నేపథ్యంలో ఎలాగైనా ఐపీఎల్ లో రాణించి జట్టులోకి రావాలని యంగ్ క్రికెటర్లు సిద్ధమవుతున్నారు.

## సి ఎస్ కేకు బిగ్ రిలీఫ్..ఇక అతడు వచ్చేస్తున్నాడు




స్పోర్ట్స్ న్యూస్, 02 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ కు బిగ్ రిలీఫ్ దక్కింది. మొదటి మ్యాచ్ కు దూరమైన మిస్టర్ కూల్ మహేంద్రసింగ్ ధోని, తిరిగి జట్టులోకి రాబోతున్నట్టు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ మేరకు తాజాగా ప్రాక్టీస్ సెషన్ లో సందడి చేశాడు మహేంద్ర సింగ్ ధోని. సిక్సర్లు, బౌండరీలు కొడుతూ చెన్నై స్టేడియంలో నూతన ఉత్సాహం నింపాడు. చెన్నై సూపర్ కింగ్స్ తన తర్వాతి మ్యాచ్ పంజాబ్ కింగ్స్ తో ఆడనుంది. రేపు చెన్నై వేదిక గానే ఈ రెండు జట్లు తలపడతాయి. మొట్ట మొదటి మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో చిత్తుగా ఓడిన చెన్నై సూపర్ కింగ్స్, సొంత గడ్డపై ఎలాగైనా పంజాబ్ ను మట్టి కనిపించాలని స్కెచ్ వేస్తోంది.

**గాయం నుంచి కోలుకున్న ధోని ?**

ఇందులో భాగంగానే ధోని కూడా తిరిగి జట్టులోకి రాబోతున్నట్లు తెలుస్తోంది. మొన్న గాయం కారణంగా మొదటి మ్యాచ్ కు ధోని దూరం అయ్యాడు. అయితే ప్రస్తుతానికైతే మహేంద్ర సింగ్ ధోని ఫిట్ గా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే రెండో మ్యాచ్ లో ధోని రంగంలోకి దిగుతాడు. ధోని వస్తే సంజు ఫీల్డింగ్ చేయాల్సి వస్తుంది. అటు సర్ఫరాజ్ ఖాన్ పై వేటు పడే ఛాన్సు ఉంటుంది. అంతేకాదు మహేంద్ర సింగ్ ధోని జట్టులో ఉంటే, చెన్నై ప్లేయర్లు రెచ్చిపోయి ఆడే ఛాన్సులు ఉంటాయి. అందుకే ఈ స్ట్రాటజీని రెండో మ్యాచ్ లో వర్కౌట్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఉర్విల్ పటేల్ , సంజు, రామకృష్ణ గోష్, ప్రశాంత్ వర్మ, సర్ఫ్ రాజ్ ఖాన్, రుతురాజ్ లాంటి యంగ్ స్టార్ లతో ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ బలంగానే కనిపిస్తోంది. కానీ మొదటి మ్యాచ్ లో మాత్రం ప్లేయర్లు తడబడి ఓడిపోయారు. కానీ రెండో మ్యాచ్ లో రెచ్చిపోతామని చెబుతున్నారు.

# 'యుగానికి ఒక్కడు-2' నుంచి తప్పుకున్న ఆండ్రియా



కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన సినిమా 'యుగానికి ఒక్కడు'. విలక్షణ దర్శకుడు సెల్వరాఘవన్ తెరకెక్కించిన ఈ అడ్వెంచరస్ థ్రిల్లర్, అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడమే కాకుండా ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని ఇచ్చింది. గత కొంతకాలంగా ఈ సినిమాకు సీక్వెల్ రాబోతుందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. దర్శకుడు సెల్వరాఘవన్ ఈ రెండో భాగం కోసం స్క్రిప్ట్ పనులను దాదాపు పూర్తి చేశారని తెలుస్తోంది. అయితే, ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల 2026లో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉంది. ఈ సీక్వెల్ వార్తలు వస్తున్న నేపథ్యంలో, మొదటి భాగంలో నటించిన నటీనటులు ఇందులో ఉంటారా? లేదా? అనే సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. ముఖ్యంగా కీలక పాత్ర పోషించిన నటి ఆండ్రియా ఈ విషయంపై స్పందిస్తూ షాకింగ్ క్లారిటీ ఇచ్చింది.

'యుగానికి ఒక్కడు-2'లో తాను నటించడం లేదని ఆమె స్పష్టం చేసింది. "నా నుండి ఈ సినిమా సీక్వెల్ ఆశించవద్దు. ఆ సినిమా జరిగితే మంచిదే, కానీ అందులో నేను మాత్రం ఉండను. ఎందుకంటే సెల్వరాఘవన్ సార్‌తో పనిచేయడం అంటే అది మామూలు విషయం కాదు, చాలా కష్టం" అని ఆండ్రియా పేర్కొంది. మొదటి భాగం షూటింగ్ సమయంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఆమె గుర్తు చేసుకుంది. కేవలం ఒక సినిమా కోసం ఏకంగా 200 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నామని, ఆ సమయంలో పడిన శ్రమ వర్ణనాతీతమని చెప్పింది. అయితే, ఆ సినిమాలో పడిన కష్టం వల్లే ఆ తర్వాత తాను చేసిన ఏ పాత్రనైనా చాలా సులభంగా చేయగలిగానని ఆమె వెల్లడించింది. సెల్వరాఘవన్ పనితీరుపై ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో సంచలనంగా మారాయి. మరి ఆండ్రియా లేని ఈ సీక్వెల్ ఎలా ఉండబోతుందో అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో ధనుష్ సరసన ఎవరు హీరోయిన్‌గా నటిస్తారనే విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.



# 'డెకాయిట్' ట్రైలర్‌కు డేట్ ఫిక్స్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10, 2026న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.


ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# 'రణబలి' నుంచి షూటింగ్ వీడియో లీక్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రణబలి'. రాహుల్ సంక్రిత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రంపై ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఇటీవల విజయ్, రష్మిక ప్రేమ పెళ్లి చేసుకోగా.. వీరిద్దరు నటిస్తున్న రణబాలి (విజయ్), జయమ్మ (రష్మిక) పాత్రలపై క్యూరియాసిటీ నెలకొంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టేజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా షూటింగ్ వీడియో లీక్ అయింది. 'రేమ్ ముండమోపినాకొడకా.. ఏడున్నావ్ రా.. మీ ఇళ్లల్లోకి వచ్చిన.. రా అవ్వా చంపుదువు కానీ' అంటూ విజయ్ గుర్రంపై వస్తున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతుండగా.. 'ఈసారి విజయ్ గట్టిగా కొట్టేలా ఉన్నాడు.. డైలాగ్ డెలివరీ కూడా చాలా బాగుంది' అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్




# ఆంజనేయుడి లీల పంచుకున్న చిరంజీవి



హనుమాన్ జయంతి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. శ్రీరాముడి పరమభక్తుడైన ఆంజనేయస్వామిని ఆరాధిస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని విశ్వాసంతో ప్రజలు పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు కూడా తమ భక్తిని వ్యక్తపరుస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో మెగాస్టార్ చిరంజీవికి ఆంజనేయస్వామిపై ఉన్న భక్తి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిన్నప్పటి నుంచే హనుమంతుడిపై అపారమైన విశ్వాసం కలిగిన ఆయన, తన జీవితంలో ప్రతి విజయానికీ ఆంజనేయుడి ఆశీస్సులే కారణమని ఎన్నోసార్లు వెల్లడించారు.

హనుమాన్ జయంతి సందర్భంగా తన నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చిరంజీవి, ఆ సందర్భంలో చోటుచేసుకున్న ఓ విశేషాన్ని వీడియో రూపంలో అభిమానులతో పంచుకున్నారు. ప్రతి ఏడాది కొన్ని నెలల్లో సూర్యకిరణాలు సప్తవర్ణాలుగా మారి తమ ఇంటి పూజామందిరంలోని హనుమంతుడి విగ్రహాన్ని పై నుంచి కింద వరకు తాకే అద్భుత దృశ్యం కనిపిస్తుందని ఆయన తెలిపారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. అలాగే ఇటీవల అయోధ్యలో బాలరాముడి విగ్రహంపై సూర్యకాంతి పడిన సంఘటనను గుర్తుచేసుకుంటూ, కోణార్క్, అరసవిల్లి వంటి దేవాలయాల్లో కూడా ఇలాంటి దైవిక కిరణాలు దర్శనమిస్తాయని చెప్పారు. అలాంటి అనుభూతి తన ఇంట్లోనూ పొందడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

చిరంజీవి తన చిన్ననాటి జ్ఞాపకాలను కూడా ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. చదువుకునే రోజుల్లో ప్రతిరోజూ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి ప్రార్థనలు చేసేవాడినని, జీవితంలో ఎలాంటి సమస్య వచ్చినా హనుమంతుడిని ఆశ్రయిస్తే పరిష్కారం దొరుకుతుందని తన అనుభవాన్ని వెల్లడించారు. ప్రస్తుతం చిరంజీవి షేర్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు మెగాస్టార్‌కు హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ స్పందిస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com